# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..








సంపుటి : 3 సంచిక : 37 ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

- సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం
- అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా
- 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారు
- ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ
- మీా అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు

## అసలు మీ స్టాండ్ ఏంటి?



- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు
- 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు
- పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు
- ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు.
- రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం

వరంగల్

వికారాబాద్ కలెక్టర్ దాడి అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది. అధికార కాంగ్రెస్- విపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. కలెక్టర్‌పై దాడి, మూసి పునరావాసం అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ తేనె తుట్టేను కదిపినట్టయ్యింది. కేంద్రమంత్రి తీరును రాష్ట్ర మంత్రులు తప్పు పట్టారు. అసలు మీ స్టాండ్ ఏంటి.. కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సొంత అభిప్రాయం లేదు. పక్క వారు చెప్పినట్టు నడుచుకుంటారు. ఇప్పుడు కూడా కేసీఆర్ చెప్పినట్టు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆదేశాలతో కిషన్ రెడ్డి మూసి అంశం గురించి మాట్లాడారు. కిషన్ రెడ్డి మీ నిద్ర వీడండి. మూసీ కాలువ వాసన చూసిన తర్వాత - మిగతా3లో



## లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్ట్‌ల పర్వం

వికారాబాద్

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్‌స్టేష్ నుంచి పరిగి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ - మిగతా3లో

# రెండోసారి కులగణన?

- అప్పట్లో కోట్లు ఖర్చు పెట్టి నిర్వహణ
- కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు
- తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు?
- అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది?
- సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు
- పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు.



హైదరాబాద్

తెలంగాణ ఏర్పడ్డాక రెండోసారి కుల గణన చేస్తున్నారు. కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాలు ఒకసారి కులం లెక్కలు తీయడానికే ఎన్నో ఇబ్బందులు పడితే, తెలంగాణలో రెండుసార్లు కులగణన ఎందుకు చేస్తున్నారు? అసలు మొదటి విడతలో కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే సమాచారం ఏమైంది? అంత హడావుడి చేసి చేపట్టిన ఆ సర్వే ఫలితాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు? 2014 ఆగస్టు 19న తెలంగాణలో ఒక సందడి వాతావరణం ఏర్పడింది. ఆరోజు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కోసం దేశ విదేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ వారంతా పల్లెలకు వచ్చారు. పెట్రోలు బంకులు వంటి నిత్యావసర వ్యాపారాలు కూడా మూసేశారు. ప్రభుత్వ, - మిగతా3లో

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

- మహేష్ కుమార్ గౌడ్ ధ్వజం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికే
- బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదు
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం
- కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆపార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికేనని విమర్శించారు. బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు. మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు ఏం చేశామో వరంగల్ విజయోత్సవ సభలో వెల్లడిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై - మిగతా3లో



## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో

- స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్‌తో ప్రయాణించే అవకాశం
- సాధ్యం చేసే ప్రయత్నాల్లో మస్క్
- గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..
- ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు

## ఇదేమన్నా స్కామా?

- నా క్లాస్ లో 99 శాతం మంది ఇండియన్లే
- అమెరికన్ స్టూడెంట్ ప్రశ్న
- ఇంతమంది అమెరికాలో చదివేందుకు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్న
- ఓ లోకల్ యూనివర్సిటీలో దాదాపుగా విద్యార్థులంతా విదేశీయులేనని వెల్లడి
- సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్‌లో అమెరికన్ల చర్చ



# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..



- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది
- ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు.
- కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి - మిగతా3లో



## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట సహా ఏడుగురి మృతి
- ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఘటన
- నిన్న సాయంత్రం ఝూర?ండ్‌లో వివాహం
- అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని వరుడి ఇంటికి వాహనంలో పయనం
- పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వాహనం కనిపించకపోవడమే ప్రమాదానికి కారణం
- సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం

# 175 సీట్లు గెలుస్తాం

**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి' కూటమి గెలుపు తథ్యమని, మూడు పార్టీలు కనీస ఉమ్మడి కార్యక్రమంతో రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చెప్పారు. నవంబర్ 20న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి 175 సీట్లు గెలుచుకుంటుందని శనివారంనాడిక్కడ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. బారామతి నియోజకవర్గం నుంచి తాను కనీసం లక్ష ఓట్ల అధిక్యంతో గెలుస్తానని ఎన్సీపీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు.

**ఏ ఒక్కరికీ సంపూర్ణ మెజారిటీ సాధ్యం కాదు**

ఉత్తరాది రాజకీయాలు, దక్షిణాది రాజకీయాలు భిన్నంగా ఉంటాయని, మహారాష్ట్ర ఎన్నికలు పూర్తిగా భిన్నమైనవని అజిత్ చెప్పారు. 1985 నుంచి మహారాష్ట్రలో ఓ ఒక్క పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించలేదని, ఈసారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఎవరో ఒకరి సహాయం తీసుకోక



తప్పదని అన్నారు. నవాబ్ మాలిక్‌కు టిక్కెట్‌పై అడిగినప్పుడు, అది తన ఒక్కడి నిర్ణయం కాదని, కూటమి కలిసికట్టుగా టిక్కెట్లు ఇచ్చిందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లపై ఇచ్చిన నినాదంపై 'మహా వికాస్ అఘాడి' తప్పుడు ప్రచారం చేసిందని, ఇదే జరిగితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు ఆపేస్తారని, దేశాన్ని హిందూ దేశంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసిందని తప్పుపట్టారు. ఇలాంటివేవీ ఈ దేశంలో జరిగే ప్రసక్తే లేదన్నారు.

**నేను ద్రోహిని కాను..**

పవార్ కుటుంబంలో చిచ్చుపై మాట్లాడుతూ, ప్రభుత్వంలోకి వెళ్తామని ఎన్నోసార్లు శరద్ పవార్‌తో తమ ఎమ్మెల్యేలు చెప్పారని, ఆ సమయంలో ఆయన తన రిటైర్‌మెంట్‌ను ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకున్నారని చెప్పారు. శరద్ పవార్ మనసులో ఏముందో ఎవరూ చెప్పలేరని, చివరకు సుప్రియా సూలే కూడా చెప్పలేరని అన్నారు. తాను వంచకుడినికాదని, తాను పార్టీలోనే ఉన్నానని, పార్టీ గుర్తు కూడా తనతోనే ఉందని, అసెంబ్లీ స్పీకర్ తమకు గుర్తు కేటాయించారని, ప్రస్తుతం ఇది సుప్రీంకోర్టు ముందు ఉందని అజిత్ పవార్ వివరణ ఇచ్చారు.

# అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి

**ముంబై :** మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు.మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు.ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ



అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు.

కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన (), శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (ూఖ), అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ , ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. మహాయుతి కూటమిలో ఃఏఖ అత్యధికంగా 148 స్థానాల్లో పోటీ చేస్తోంది. షిండే వర్గానికి చెందిన శివసేన 85 స్థానాలలో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఔఅఖ వర్గం 55 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహా అఘాడీ వర్గంలో కాంగ్రెస్ 102 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన) 94 స్థానాల్లో, శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (ూఖ) 85 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టింది. అఖిలేష్ యాదవ్ కు చెందిన ఎస్పీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టగా.. మిగతా పార్టీలు 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

# ఇదేమన్నా స్కామా?

అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లిన విద్యార్థులపై అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం విపరీతంగా చర్చ జరుగుతోంది. ఇంతమంది ఇండియన్లు అమెరికాకు ఎందుకు వస్తున్నారని, డిగ్రీ కోసం కాకుండా అమెరికాలో ఉద్యోగం, వీసాల కోసం ప్రయత్నిస్తున్నారని యూజర్లు కామెంట్లు పెడుతున్నారు. అమెరికాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్ లో ఓ యువతి చేసిన పోస్టు ప్రస్తుతం చర్చకు దారితీసింది. అమెరికాలో పుట్టిపెరిగిన 26 ఏళ్ల యువతి నంటూ చెప్పుకున్న సదరు యూజర్.. తాను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ కోసం ఓ సాధారణ యూనివర్సిటీ కాలేజీలో చేరానన్నారు. తొలిరోజు క్లాసుకు వెళ్లినపుడు అక్కడున్న వారిని చూసి ఆశ్చర్యపోయానని వివరించారు. తన క్లాసులో 99 శాతం మంది విదేశీయులేనని, అందులోనూ ఇండియన్లేనని పేర్కొంది. ఆ యూనివర్సిటీ పెద్దగా పేరున్నదేమీ కాదని చెబుతూ.. ఇలాంటి కాలేజీలో ఇంతమంది విదేశీయులు చేరారంటే ఇదేమన్నా స్కామ్ అయి ఉంటుందా అని సందేహం వ్యక్తం చేసింది. ఇంతమంది ఇండియన్లు నిజంగా అమెరికాకు మాస్టర్స్ డిగ్రీ కోసమే వచ్చారా.. ఇక్కడ ఉద్యోగం సంపాదించుకుని, వీసా పొందాలని వచ్చే వారు చాలామంది నెలల తరబడి ఉద్యోగాల కోసం వెతుకుతున్నా దొరకడంలేదని చెప్పింది. ఎన్నో ఆశలతో వస్తున్న వారిలో చాలామంది యువతీయువకులు చివరకు బాధితులుగా మిగిలిపోతున్నారని సానుభూతి వ్యక్తం చేసింది. వారి పరిస్థితి చూస్తే, భవిష్యత్తుపై వారి ఆశలు వింటుంటే తనకు వారిపై జాలి కలుగుతోందని చెప్పింది. అదే సమయంలో క్లాస్



రూంలో వారి ప్రవర్తన సరిగా లేదని విమర్శించింది. ఓవైపు ప్రొఫెసర్ క్లాసు తీసుకుంటున్నా పలువురు విద్యార్థులు గట్టిగా మాట్లాడుతున్నారని, క్లాస్ రూంలో ఎలా ప్రవర్తించాలో వారికి తెలియదని ఎద్దేవా చేసింది. ఈ పోస్టుకు బదులిస్తూ.. అంతకుముందుతో పోలిస్తే ఇటీవలి కాలంలో అమెరికా వర్సిటీలలో చేరే భారత విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఓ యూజర్ చెప్పారు. ఎడ్యుకేషన్ లోన్లు సులభంగా లభించడంతో పాటు యూనివ ర్సిటీల దరఖాస్తు విధానాలను సరళీకృతం చేయడమూ ఓ కారణమేనని వివరించారు. కాగా, అమెరికా ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2022-23 విద్యాసంవత్సరంలో అమెరికాలోని వివిధ యూనివర్సిటీలలో చేరిన ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 2,68,923.. ఏటేటా దాదాపు ఇంతే మొత్తంలో భారత విద్యార్థులు అమెరికా వర్సిటీలలో చేరుతున్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు ఈసీ నోటీసు

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ చర్యలకు దిగింది. రెండు ప్రత్యర్థి పార్టీలు చేసిన ఫిర్యాదులపై స్పందన తెలియజేయాలంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వేర్వేరుగా ఈసీ లేఖలు రాసింది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట లోగా వారి వివరణను తమముందు ఫైల్ చేయాలని ఆదేశించింది. జార్ఖాండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు నవంబర్ 11న బీజేపీ ఫిర్యాదు చేసినట్టు ఖర్గేకు రాసిన లేఖలో ఈసీ తెలిపింది. ఇదే తరహాలో నడ్డాకు కూడా ఈసీ లేఖ రాస్తూ, ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని నవంబర్ 13న కాంగ్రెస్ రెండు ఫిర్యాదులు చేసినట్టు తెలిపింది.

**ఫిర్యాదులివే...**

ఎన్నికలకు సిద్ధమైన మహారాష్ట్రలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగం గురించి తప్పుడు ఆరోపణలు చేశారని, రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని పేర్కొంటూ ఆయనపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రతినిధి బృందం నవంబర్ 6న ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను కలిసిందని, రాహుల్ తన ప్రసంగాల్లో రాష్ట్రాలను ఒకరిపై మరొకరిని ఉసిగొలిపే ప్రయత్నాలు చేశారని, అబద్ధాలు ప్రచారం చేశారని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నవంబర్ 11న మీడియాకు తెలిపారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం ఈసీకి రెండు ఫిర్యాదులు చేసింది. ఒకటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాగా, మరొకటి కేంద్ర హోం



మంత్రి అమిత్‌షాపై చేసింది. మహారాష్ట్ర, జారా?ండ్‌లో వీరు తప్పుదారి పట్టించే విభజన ప్రసంగాలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తీవ్రమైన ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడటంపై విచారణ జరపాలని ఈసీని కోరినట్టు జైరాం రమేష్ తెలిపారు. ఈసీకి కాంగ్రెస్‌కు రాసిన లేఖల ప్రతులను కూడా ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రెండు విడతల జారా?డ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తొలివిడత నవంబర్ 13న జరుగగా, రెండో విడత నవంబర్ 23న జరగాల్సి ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం ఒకే విడతలో నవంబర్ 20న జరగనున్నాయి. రెండు రాష్ట్రాల కౌంటింగ్ నవంబర్ 23న జరిపి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు.

## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రి రామమూర్తి నాయుడు శనివారం కన్ను మూశారు. కొద్దిరోజుల కిందట అనారోగ్యానికి గురైన ఆయన, హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలిసింది.చిన్నాన్న ఆరోగ్యం విషయంలో తెలియగానే అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు మంత్రి లోకేష్. అసెంబ్లీ నుంచి నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. తీవ్ర అస్వస్థతో హైదరాబాద్‌లో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటి లేటర్‌పై చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసినట్లు నందమూరి రామకృష్ణ వెల్లడించారు. ఆయన మరణానికి సంతాపం ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న చంద్రబాబు.. సోదరుడి మరణవార్త తెలియగానే హైదరాబాద్‌కు బయల్దేరారు.ఏఐజీ హాస్పిటల్ రిలీజ్ చేసిన హెల్త్ బులిటిన్ ప్రకారం.. ఈ నెల 14న ఉదయం 8 గంటలకు రామమూర్తి నాయుడు కార్డియాక్ అరెస్ట్‌తో అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు రామ్మూర్తి నాయుడు మరణించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.నారా కర్జురనాయుడు-అమ్మన్నమ్మ దంపతుల రెండో కుమారుడు రామ్మూర్తి నాయుడు. సీఎం చంద్రబాబుకు తమ్ముడు. టీడీపీలో చేరిన రామమూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. రామమూర్తి నాయడుకి ఇద్దరు పిల్లలు. ఒకరు హీరో రోహిత్ కాగా, మరొకరు గిరీష్.


## ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లాను భారత్ రప్పిస్తారా..? కెనడా విదేశాంగ మెలోనీ ఏం చెప్పారంటే..?

అరెస్టయిన ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌కు అప్పగించాలని కోరుతామని కేంద్రం చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఉగ్రవాదిని భారత్‌కు అప్పగిస్తారా? అని కెనడా విదేశాంగ మంత్రిని మెలోనీ జాలీని ప్రశ్నించగా.. ఈ విషయం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఖలిస్తానీ



ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌లో మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఇటీవల అతన్ని కెనడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే, దల్లాను భారత్‌కు అప్పగించాలని కోరుతామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. మెలోనీ జాలీని భారత్ డిమాండ్‌పై ప్రశ్నించగా.. ఈ విషయం ఇంకా విచరణలోనే ఉందని.. దానిపై ఇప్పుడు ఏమీ చెప్పలేనన్నారు. భారత దౌత్యవేత్తల నుంచి ఏదైనా సమాచారం కోరితే వారితో మాట్లాడుతామని.. అప్పగింత విజ్ఞప్తిపై నిర్దిష్ట సమాచారం లేదన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ స్థాయిలో చర్చలు కొనసాగిస్తామన్నారు. కెనడాలో కాల్పుల కేసులో అర్ష్ దల్లా అక్టోబర్ 28న అరెస్టయ్యాడు. అర్ష్ దల్లా భారత్ నుంచి పరారై కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. అతనిపై హత్య, హత్యాయత్నం, దోపిడీ, ఉగ్రవాద చర్యలకు పాల్పడడం తదితర 50కిపైగా కేసులు నమోదయ్యాయి. మే 2022లో దల్లాపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. 2023 సంవత్సరంలో అర్ష్ దల్లాను భారత్ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతన్ని అప్పగించాలని గతంలో కెనడా ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది. భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో అర్ష్ దల్లా ఉదంతం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఇటీవల, కెనడాలోని హిందూ దేవాలయంపై ఖలిస్తాన్ తీవ్రవాదులు దాడి చేయగా.. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఘటనపై విమర్శలు గుప్పించారు.

## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో




**న్యూయార్క్ :** వ్యోమనౌక అంటే వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లేది అనే అర్థం మారే అవకాశం ఉన్నది. వ్యోమనౌకను సూపర్‌ఫాస్ట్ విమానంగా వినియోగించేందుకు స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ కొత్త ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రపంచంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలని మస్క్ భావిస్తున్నారట. తన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ వ్యోమనౌక ద్వారా అంగారకుడిపైకి మనుషులను పంపించాలని ఇంతకాలంగా మస్క్ ప్రణాళిక. అయితే, భూమిపై మనుషుల ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు రచిస్తున్నట్టు ఒక కథనం వెలువడింది. స్టార్‌షిప్ ద్వారా సాధారణ విమాన ప్రయాణ దూరాన్ని దాదాపు 2,200 శాతం తగ్గించొచ్చని మస్క్ భావిస్తున్నట్టు 'యూనిలాడ్ టెక్' వార్తాసంస్థ పేర్కొన్నది.

**గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..**

మొదట అమెరికాలోని న్యూయార్క్ నుంచి చైనాలోని షాంఘై మధ్య స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ ప్రణాళికలు రచిస్తున్నట్టు వార్తాసంస్థ తెలిపింది. ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ దూరం దాదాపుగా 14 గంటల 50 నిమిషాలు. స్టార్‌షిప్‌లో మాత్రం 39 నిమిషాల్లో చేరుకోవచ్చుట. గంటకు 27 వేల కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే సామర్థ్యం స్టార్‌షిప్ వ్యోమనౌకకు ఉంది. రెండో దశలో లండన్ నుంచి న్యూయార్క్‌కు, పారిస్ నుంచి న్యూయార్క్‌కు, ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు సైతం స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ భావిస్తున్నారట. ఇది కనుక అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం బాగా తగ్గి ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు కేవలం 40 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

పొగమంచు ఏడుగురి ప్రాణాలు తీసింది. వీరిలో అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట కూడా ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ ఉదయం జరిగిందీ విషాదం. పొగమంచు కమ్మేయడంతో బాధితులు ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెళ్తున్న టెంపో కనిపించకపోవడంతో దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త జంటకు నిన్న సాయంత్రమే ఝార?ండ్‌లో వివాహమైంది. అనంతరం వాహనంలో ధామ్‌పూర్‌లోని వరుడి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ముందు వెళ్తున్న టెంపోను బలంగా ఢీకొట్టడంతో వాహనాలు రెండూ పక్కనే ఉన్న లోయలోకి పడిపోయాయి. ప్రమాద సమయంలో వధూవరులు, అత్తమామలు, వరుడి సోదరుడు సహా వాహనంలో 11 మంది ఉన్నారు. ప్రమాదంలో నవదంపతులతోపాటు వారి కుటుంబంలోని మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పొగమంచు కారణంగా దారి కనిపించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో..

-మొదటిపేజీ తరువాయి

తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు



కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెట్టుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ - ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడాలని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. లగచర్ల బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను శనివారం కలిశారు. కమిషన్ చైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు కోరారు. అనంతరం సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్, అధికారులపై దాడి చేశారని అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని, దాడి చేశారని మండిపడ్డారు. రేవంత్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమి మాత్రమే ఉందా ? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారం , దూరంకారం గిరిజనులపై చూపిస్తున్నాడని మండిపడ్డారు. భూమిపుత్రుల భూములను గుంజుకొనే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. వారి కడుపుకాలి తిరగపడితే వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ప్రయత్నాన్ని విరమించుకొని.. గిరిజనులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని.. కానీ, ఒక కలెక్టర్ అక్కడికి వెళ్తే ఒక్క పోలీస్ అధికారి లేకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటలిజెన్స్ ఏమైంది ? అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

**దాడులు చేసిన పోలీసులపై కేసులు పెట్టాలి :**



**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

లగచర్లలో దాడి జరిగింది అధికారులపై కాదని.. గిరిజన ప్రజల మీద అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన మహిళలపై దాడులు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని కమిషన్‌ను కోరారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. గిరిజన ప్రజల పై లైంగిక దాడులు చేశారని మహిళలు చెపుతున్నారని.. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీకి కమిషన్ వ్యతిరేకం కాదన్నారు. భూములు కోల్పోతున్న గ్రామస్తులు తమను కలిశారని.. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు అంబేద్కర్ కల్పించారని.. లగచర్ల గ్రామంలో కమిషన్ త్వరలో పర్యటిస్తుందని.. కమిషన్ ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటుందని.. అన్యాయం జరిగితే కమిషన్ అసలు ఊరుకోదన్నారు. అధికారులపై జరిగిన దాడులు కమిషన్ ఖండిస్తుందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి కులగణన?

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేటు ఉద్యోగులు సెలవులు పెట్టారు. టిక్కెట్లు దొరకని, డబ్బు పెట్టుకోలేని వారు మహారాష్ట్ర నుంచి సైకిల్ తొక్కుకుంటూ తెలంగాణ వచ్చి సర్వేల్లో పాల్గొన్నారు. లండన్, గల్ఫ్ దేశాల నుంచి విమానాల్లో వచ్చి మరీ సర్వేలో పాల్గొన్నారు.ఆ రోజు సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా దాని గురించి ప్రచారం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, భూ యాజమాన్య, వృత్తి సంబంధ అంశాలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం కావాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు.దీంతో 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, కోటీ ఆరు లక్షల ఫారాలు ప్రింట్ చేసి, తెలంగాణలో ఎవరూ సర్వే మిస్ కాకూడదంటూ భారీ ఎత్తున ప్రచారం చేసి, 8 అంశాలపై 94 ప్రశ్నలతో విస్తృతంగా చేసిన సర్వే అది.ఆ సర్వేలో కోటి మూడు లక్షల కుటుంబాలు పాల్గొన్నాయని అంచనా. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, దాదాపు 25 వేల మంది డేటా ఎంట్రీ సిబ్బందిని ఉపయోగించి, మనుషులకున్న భూముల నుంచి రోగాల వరకూ సమాచారం సేకరించి, క్రోడీకరించి, వాడుకోవడానికి వీలుగా భద్రపరిచారు.భారతదేశ చరిత్రలో ఎక్కడా ఇంత పకడ్బందీగా, ఇంత విస్తృతంగా, ఒకేరోజు సర్వే జరగలేదని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆ ర్‌హెచ్‌ఆర్‌డీ) తమ శిక్షణా తరగతుల్లో చెప్పేంతగా జరిగిన సర్వే అది. లిమ్కా బుక్ రికార్డులకూ ఎక్కిన సర్వే అది. ప్రభుత్వ రంగ సాఫ్ట్ వేర్, డేటా ఇన్ఫర్మేటిక్స్ విభాగం వారికి అయితే అదొక కేస్ స్టడీ.ఈ సర్వేపై కోర్టుల్లో పదుల సంఖ్యలో కేసులు కూడా వేశారు.ఆ సర్వేల ఫారాల ప్రింటింగుకే 6 కోట్లరూపాయలు ఖర్చయింది. డేటా ఎంట్రీకి కాలేజీల గదులు వాడుకున్నారు. సర్వే చేసిన వారంతా ప్రభుత్వ సిబ్బంది కాబట్టి అదనపు ఖర్చు లేదు. సిబ్బంది జీతాలు, డేటా స్టోరేజీ, డేటా ఎంట్రీలు మినహా మొత్తంమ్మీద 34 కోట్ల వరకూ ఖర్చు అయిందని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ అంచనా.అయితే, ఈ సర్వే కోసం ఎంత ఖర్చు చేశారో ప్రభుత్వం ఇంతవరకూ వెల్లడించలేదు.ఆ సర్వేపై కోర్టులో కేసులు ఉండటం వల్లనే బీఆర్ఎస్ పార్టీ బయట పెట్టలేదు. కోర్టులే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చెప్పాయి. కానీ ఆ సమాచారాన్ని ప్రభుత్వం తన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం విస్తృతంగా ఉపయోగించింది. దేశంలో ఎవరూ పెట్టనన్ని పథకాలు తెలంగాణలో ప్రారంభం కావడానికి అదే కారణం. గొర్లు, బర్లు నుంచి రైతు బంధు వరకూ పథకాలన్నీ ఆ సర్వే వల్లనే వచ్చాయి. దానివల్లే తెలంగాణలో తలసరి ఆదాయం పెరిగింది" అని బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ చెప్పారు.అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కాని, ఇప్పటి రేవంత్ ప్రభుత్వం కాని ఆ సర్వే సమాచారం బయట పెట్టలేదు. గతంలో ఆ సర్వే గురించి ఎన్నోసార్లు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడు దాని గురించి మాట్లాడటం మానేసి, మళ్లీ అలాంటి సర్వేనే మొదలు పెట్టారు."కేసీఆర్ పాలనలో సమగ్ర సర్వే పేరుతో ఒకటి చేయించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆ రిపోర్టును బయట పెట్టవచ్చు కదా. ఒక రిపోర్ట్ ఉండగా మళ్లీ బీసీ గణన ఎం దుకు, కులాలు మారతాయా? ఇదంతా టైమ్ పాస్ వ్యవ హారం" అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు .గతంలో చేసిన సర్వేని ఈ ప్రభుత్వం వాడుకోవచ్చు. కానీ అలా చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని రేవంత్ భయం. రిజర్వేషన్ కేసుల విషయంలో కోర్టులకు కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఇస్తే సరిపోతుంది. కానీ కేసీఆర్ హయాంలో వచ్చిన డేటా ఆధారంగా తాను నిర్ణయాలు తీసుకోకూడదన్న కారణంతోనే కొత్త సర్వే చేపట్టారు. ఈ సర్వే లోపభూయిష్టమైనది. ఇది కోర్టుల్లో నిలబడని సర్వే" అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర కుటుంబ సర్వే పేరిట వివరాలు సేకరించారు. ఆ వివరాలు నాడు కేసీఆర్ బయటపెట్టలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రయోజనం చేకూర్చేందుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా సర్వే చేపడుతున్నట్లుగా కనిపిస్తోంది. కుల గణన సర్వే రిపోర్టుకు సంబంధించి కోర్టులో ఇబ్బందులు తలెత్తితే దోషులు కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే" అని బీజేపీ నాయకుడు కాసం వేంకటేశ్వర్లు అన్నారు.బీఆర్ఎస్ సర్వే సమాచారం బయట పెట్టకపోవడానికి హైకోర్టు కేసు ఒక సాకు మాత్రమే, అనధికారికంగా ఆ సమాచారం చాలా మందికి ఇచ్చారు. పైగా అది అశాస్త్రీయ సమాచారం. ఇక రేవంత్ చేపడుతున్న సర్వేలో ప్రశ్నలు కూడా అశాస్త్రీయమే. బీసీల్లో ఏ తరం వారు ఎందరు చదువుకున్నారు? అనే సమాచారం అందులో లేదు. ఎందరు వలస పోతున్నారు అనే సమాచారం కూడా అందులో లేదు. హడావుడిగా చేస్తున్నారు. ఈ రెండు సర్వేలతో బీసీల నిజమైన స్థితిగతులు తేలవు. ఇందులో ఉపకులం ప్రస్తావన లేదు. రాహుల్ చెప్పారని చేస్తున్నారు తప్ప రేవంత్‌కి చిత్తశుద్ధి లేదు" అని సీనియర్ పాత్రికేయుడు దుర్గం రవీందర్ అన్నారు .

## లగచర్ల దాడి ఘటనలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం

-మొదటిపేజీ తరువాయి

లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సీరియస్ తీసుకున్న పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. లగచర్ల దాడిలో పోలీసులు మొత్తం 47 మంది నిందితులను గుర్తించగా.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, మరో 21 మందిని రిమాండ్ చేశారు. దాడిలో కీలకంగా వ్యవహరించిన సురేశ్‌రాజ్, దేవదాస్, గోపాల్‌నాయక్, విజయ్, విఠల్ పరారీలో ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అరెస్టుల నేపథ్యంలో ఆ మూడు గ్రామాల్లో నిశబ్ద వాతావరణం చోటు చేసుకుంది. ఈ దాడిలో సురేష్ ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సురేశ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడని, దాడికి ముందు.. ఆ తర్వాత కూడా అతడి ఫోన్ నుంచి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో 42 సార్లు మాట్లాడినట్లు కాల్‌డేటా రికార్డ్ (సీడీఆర్) ద్వారా గుర్తించారు. సురేశ్ తనకు ఫోన్ చేసిన విషయం వాస్తవమేనని, భూసేకరణకు వచ్చిన అధికారులతో శాంతంగా మాట్లాడాలని సూచించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

## అసలు మీ స్టాండ్ ఏంటి?

-మొదటిపేజీ తరువాయి

అయినా నిజం మాట్లాడాలి. ఆ దేవుని సాక్షిగా వాస్తవాలు చెప్పాలి. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చావా..? మీరు అసలు తెలంగాణ బిడ్డేనా.. మీరు ఒక్కసారి డీఎన్ఏ పరీక్ష చేసుకోండి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లు ఎలా పాస్ అయ్యిందో మీకు తెలుసా..? ఆ రోజులు మరచిపోయారా అని' మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు.

**అసలు మీ స్టాండ్ ఏంటి..**

'రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును మీరు వ్యతిరేకిస్తున్నారా..? ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన అధికారులతో ప్రవర్తించేది అలాగేనా..? జిల్లా మేజిస్ట్రేట్ అయినా కలెక్టర్‌పై దాడి చేయడాన్ని సమర్థిస్తారా..? ఆ దాడిని ఖండించని మీరు కేంద్రమంత్రిగా ఉండే అర్హత కోల్పోయారు. కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారు, చేయించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ ఘటనపై మీ వైఖరి ఏంటో చెప్పాలి. మీ పార్టీ స్టాండ్ ఏంటో బహిరంగ పరచాలి. కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావ్. ఎంపీగా సికింద్రాబాద్‌కు ఏం చేశావ్. ఇదే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని' పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ఎమర్జెన్సీ ల్యాండ్.. ఏం జరిగిందంటే




హైదరాబాద్, నవంబర్ 16: విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఓ విమానంలో బాంబు పెట్టారంటూ కాల్ రావడంతో అధికారులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు వెళ్తున్న విమానంలో బాంబు ఉందంటూ సిబ్బందికి సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. సీఐఎస్ఎఫ్ అధికారులతో పాటు మిగిలిన అధికారులు పూర్తిస్థాయిలో విమానాన్ని తనిఖీలు చేశారు. అత్యవసరంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దాదాపు గంటకు పైగా అధికారులు విమానాన్ని పూర్తిస్థాయిలో సోదాలు చేశారు. అయితే విమానంలో ఎలాంటి బాంబు లేదని.. ఆ కాల్ ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. మరోవైపు ఓ ప్రయాణికుడు కూడా విమానంలో బాంబు పెట్టారని చెప్పడంతో అతడిని కూడా ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే గత రెండు వారులుగా శంషాబాద్ విమానాశ్రయానికి ఐదోసారి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అలాగే దేశవ్యాప్తంగా కూడా వరుసగా ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అందులో భాగంగానే శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు ఐదు సార్లు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఈరోజు కూడా బాంబు బెదిరింపు కాల్ రావడంతో.. ప్రయాణికులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని చెబుతూ వారిని విమానంలో నుంచి దింపేసిన తర్వాత పూర్తిస్థాయిలో తనిఖీలు చేశారు. అయితే బాంబు లేకపోవడంతో పాటు ఫేక్ కాల్ అని అధికారులు గుర్తించారు. అలాగే కాల్ చేసిన వ్యక్తితో పాటు సదరు ప్రయాణికుడిని కూడా అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

మొదటిపేజీ తరువాయి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తీవ్ర విమర్శలు గుప్పించారు. లగచర్లపై బీఆర్ఎస్ చేసిన దుర్మార్గపు చర్యలు బయటపడ్డాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తండ్రి చాటు పిలగాడని విమర్శించారు. ఇవాళ(శనివారం) సీఎల్పీ మీడియా సెంటర్‌లో మందుల సామేలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదేనని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో ఉన్న ఆరుగురు రాబందులేనని ఆక్షేపించారు. కలెక్టర్లను మాజీ సీఎం కేసీఆర్ బానిసలుగా చేశారని ధ్వజమెత్తారు. ఐఏఎస్‌లతో కాళ్లు మొక్కించుకోవడం, దాడి చేయడం బీఆర్ఎస్ నాయకుల పని అని మందుల సామేలు ఆరోపించారు.

**ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం**

"కాళ్లు మొక్కిన వారిని కేసీఆర్ ఎమ్మెల్సీలను చేశారు. నీ జేజమ్మ వచ్చినా మమ్మల్ని ఏం చేయలేరు. ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం ఉంది. మమ్మల్ని గోరంత కూడా ఏం చేయలేరు. రేవంత్ ఎక్కడ దోచుకున్నాడో చెప్పండి. తెలంగాణ పేరు మీద బీఆర్ఎస్ నాయకులు లీడర్లు అయ్యారు. రేవంత్ రెడ్డిని ఎవరు దించుతారో రండి. హరీష్‌రావు మేడిగడ్డ దగ్గర చాప వేసుకొని పడుకున్నాడు. బీఆర్ఎస్ తెర చినిగిపోయింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ దగ్గర పడుకుంటే మంచిది. బీజేపీ నాయకులు మూసీ దగ్గర పడుకుంటా అంటే మేమేమైనా వద్దని అన్నామా.. అడ్డుకుంటున్నామా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు మనిషికో గ్లాస్ తీసుకెళ్లి మూసీ నీళ్లను తాగాలి" అని మందుల సామేలు ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు సోదరుడి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు

గుండెపోటుకు గురైన వైనం

తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న ఏఐజీ ఆసుపత్రి వర్గాలు

రామ్మూర్తినాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ఈ మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుకు గురయ్యారు. రామ్మూర్తినాయుడ్ని బతికించేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, ఆయన తుదిశ్వాస విడిచారని ఏఐజీ వర్గాలు ప్రకటన విడుదల చేశాయి. రామ్మూర్తినాయుడి మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి మృతి దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో అలరించిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం ప్రదర్శన





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ బృందనికి స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమంలో ప్రదర్శన కోసం ఆహ్వానం రాగ, బృందం సభ్యుడు ఢిల్లీ లో శ్రీధర్ బృందం తమ ప్రదర్శనతో అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ... దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్ లో భగవాన్ బిర్సా ముండా జయంతి లో పాల్గొనడం జరిగిందని, కార్యక్రమంలో దేశ రాష్ట్ర పతి ద్రౌపతి మూర్ము ముఖ్య అతిథిగా సారథ్యం వహించగా ఉపరాష్ట్రపతి మరియు పార్లమెంట్ స్పీకర్ పాల్గొని భగవాన్ బిర్సా ముండా గారికి ఘన నివాళ్ళు అర్పించాచారు. రాష్ట్ర పతి మూర్మూ కర్యక్రమ నంతరం ప్రతి ఒక్క కళాకారులను కలుస్తూ వారితో కలిసి నృత్యం చేయడం కళాకారులను ప్రోత్సహించడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా దేశ నలుమూలలనుండి ఆదివాసీ కళాకారులు వచ్చి తమతమ కళా ప్రదర్షణలు చేయగా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జట్టు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అన్నారు మరియు నాకు ఈ కార్యక్రమానికి రావడం మతో రాష్ట్రపతి గారు కలిసి ఫోటోలు దిగడం నృత్యం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని ఈ అవకాశం కల్పించిన మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ వారికి మరియు నాకు అంతర్గతంగా బహిర్గతంగా సాహకరించిన ప్రతిఒక్కరికీ నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు...ఈ కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్ సభ్యులు చిట్టిబాబు శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యంగేతర శక్తిగా తిరుపతి రెడ్డి?

**మెదక్ :** వంత్ రెడ్డి సీఎం పదవి ఐదేళ్లేనని గుర్తుంచుకోవాలని, ఆయనకు దమ్ముంటే తమతో కొట్లాడా లని, రాజకీయంగా తలపడాలి కానీ పేదలు, రైతులకు మాత్రం నష్టం కలిగొంచవద్దని కేటీఆర్ (ఖిఖీ) హెచ్చరించారు. సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న లగచర్ల బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నాడు పరామర్శించారు. వారితో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమ వద్ద నుంచి భూములు లాక్కోవద్దని నిరసన తెలిపిన లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ ఎత్తివేసి, వారిని జైళ్ల నుంచి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 30, 40 కిలోల బరువు కూడా లేని పిల్లలు అధికారులపై హత్యాయత్నం చేశారంటూ కేసులు పెట్టడానికి రేవంత్ రెడ్డికి మనసు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రాబందులా మారారని కేటీఆర్ విమర్శించారు. గతంలో ఫార్మా కంపెనీలను విమర్శించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు కేసీఆర్ హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ పెడితే తన కుటుంబసభ్యుల కోసం మార్చారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లోనే మొదట



తిరుగుబాటు మొదలైందని, సంగారెడ్డి జిల్లా న్యాలకల్‌లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటం మొదలవుతుందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు. ఫోన్‌లో ఆయన ఇచ్చే ఆదేశాలను అధికారులు పాటిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం వేల ఎకరాలు కావాలని రేవంత్ సర్కార్ చెబుతోంది. తమ భూములు తీసుకోవద్దని చెప్పినందుకు వారిపై అక్రమ కేసులు బనాయించి రైతులు, పేదల్ని వేధింపులకు గురిచేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ పై విమర్శలు గుప్పించారు. ఫార్మా సిటీ పేరుతో జరుగుతున్న ఆందోళనలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. అల్లుడి ఫార్మా కంపెనీకి కొడంగల్‌ను రాసివ్వాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయగా ప్రజలు తిరగుబాటు చేస్తున్నారు. వారిని భయపెట్టి భూములు లాక్కునేందుకు కలెక్టర్, ఉన్నతాధికారులపై హత్యాయత్నం అంటూ రైతులపై అక్రమ కేసులు పెట్టారు. ఇప్పుడు కొడంగల్ తలెత్తిన పరిస్థితి, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. కేసులు పెడితే ఏం చేయాలో మాకు తెలుసు. కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నోళ్లం. ఈ కేసులు, పోరాటాలు మనకు కొత్త కాదు. అక్రమ కేసులు పెడితే బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దు. వీటిని చట్ట పరంగా కోర్టుల్లోనే ఎదుర్కొని కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెబుతాం. రేవంత్ రెడ్డికి చేతైనేతే మాతో పోరాడాలని, పేదలు, రైతులతో పోరాడి ఇబ్బంది పెట్టడం సరికాదని కేటీఆర్ పేర్కొన్నారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**డిసెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కే ఆర్ నాగరాజు పిలుపు.**



**ఖమ్మం :** ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభ కు ముఖ్యఅతిథిగా చెల్లూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషయిన్ అఫ్ మాల టీం రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ నాగరాజు , మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ చెన్నయ్య లు హాజరైనరు . ఈ సభకు అధ్యక్షులుగా పల్లా రాజశేఖర్ అడ్వకేట్ , కన్వీనర్ గుంతేటి వీరభద్రం వహించారు. దీనిలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డి సర్వైయ్య , సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లే , టీం రాష్ట్ర కార్యదర్శి మేకల రవీందర్ , డాక్టర్ గోపీనాథ్ , భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు మందాల భాస్కర్ , ప్రముఖ గాయకులు రెంజర్ల రాజేష్ , పిల్లి బాలరాజు, తలమల హుస్సేన్ , ఉద్యోగుల సంఘం నాయకులు , జంగం లక్ష్మణరావు , ముత్తమాల ప్రసాదు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించినారు . స్వర్ణకుమారి , విజయలక్ష్మి , డాక్టర్ బాబు రత్నాకర్ తదితరులు హాజరయ్యి ప్రసంగించినారు . ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు హాజరైనారు . వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు . మాలల ఆత్మగౌరవం కోసం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల అస్తిత్వానికి దెబ్బగా ఉండే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి చైతన్యవంతమై , శక్తిని నిరూపించుకొని , మనకు రావాల్సిన హక్కులు సాధన కొరకు పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం ఎవరికీ వ్యతిరేకం కాదని కేవలం మాలలు ఆత్మగౌరవం కోసమే ఉద్యమించాలని పలువురు తెలియజేశారు . దీనిలో జగన్ సాయిబాబ , సురేష్ , రత్తయ్య , శంకర్ , కృష్ణ శ్రీనివాస్ మొదలకు వారు హాజరైనారు .

# ఉద్యోగం సాధించిన యువకునికి నగదు అందజేత.

**కమాన్ పూర్ :** రామగిరి మండలం కల్వచర్ల చెందిన పందిళ్ళ శ్రీధర్ కు 5 వేల రూపాయల నగదును రేండ్ల కుమార స్వామి శారద దంపతులు అందజేశారు. గత 30 సంవత్సరాలుగా క్షవర శాల నడిపించుకుంటూఉన్నారు . ఆర్థిక పరిస్థితి బాగోలేకుండే అలనాటి పరిస్థితుల నుంచి పట్టుదలతో చదివి పందిల్ల శ్రీధర్ ఇటీవల గ్రూప్ 4 పరీక్షలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించగా శనివారం రేండ్ల శారద కుమారస్వామి వారి స్వగృహంలో కలసి వారిని శాలువాతో సన్మానించి 5000/- ఆర్థిక సాయం చేయడం జరిగింది.... అనంతరం రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ శ్రీధర్ చిన్నప్పటి నుంచె ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొందు మరియు ఆర్థికంగా కూడా ఎన్నో కష్టాలు అనుభవించుకుంటూ కూడా కష్టపడి చదివి ఈరోజు ఈ గవర్నమెంట్ ఉద్యోగం సాధించడం మామూలు విషయం కాదు. తన కష్టానికి ఫలితం ఈరోజు దక్కిందని నేను అనుకుంటున్నాను మరియు మరెన్నో అవరోధాలు అధిగమించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కుమారస్వామి దంపతులు అన్నారు. కల్వచర్ల యువతకు శ్రీధర్ స్ఫూర్తినిచ్చాడని అనుకుంటున్నాను శ్రీధర్ కు ఆర్థికంగా గాని పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని ఎలాంటి సాయం చేయడానికి అయినా నేను ముందుంటాను అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, తోట గోపాల్, సైడ్ల సత్యనారాయణ, రాపెల్లి సాయిరెడ్డి, ఉధరి మల్లమ్మ, వేగొలపు లక్ష్మి, నిమ్మది నరేష్, ఎనగందుల



సదాశివం, మేర రాజమ్మ, కట్ట సత్యనారాయణ గో చారి, రాపెల్లి లింగయ్య, గొల్లపల్లి యూత్ అధ్యక్షుడు సూర్యం యాదవ్, బూడిద సంపత్, మరియు తదితరులు పాల్గొన్నారు...

## అయ్యప్ప స్వామి, సాయిబాబా నూతన ఆలయ ప్రతిష్టపన



**వాస్తవ నేస్తం,కోటగిరి :** కోటగిరి మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ,సాయిబాబా దేవాలయము యంత్ర, విగ్రహ, ప్రతిష్ట మరియు మహకుంభాబిషేక మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు గణపతి పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి యంత్ర స్థాపన - విగ్రహ ప్రతిష్ట - ప్రాణ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ స్వామి వారి కృప,కటాక్షాలు అందరిపై ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రీ సాయి అయ్యప్ప చారిటబుల్ ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కారు తనిఖీ చేసిన పోలీసులు

**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిమిత్తం అక్కడకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేదు అనుభవం ఎదురయ్యింది. చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న సందర్భంలో మహారాష్ట్ర పోలీసులు రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో ప్రతి పార్టీ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న పోలీసులు.. సీఎం రేవంత్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేయడం హాట్ టాపిక్ గా మారిందమహారాష్ట్రలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్ధతుగా ఎన్నికల సభలో పాల్గొనేందుకు శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో నాగ్ పూర్ కు చేరుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడి నుంచి చంద్ర పూర్ లోని గుగూస్ లో ఏర్పాటు చేసిన సభకు రోడ్డు మార్గంగా వెళ్తున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆపి పోలీసులు తనిఖీలు చేశారు. పోలీసులు తనిఖీ జరుగుతున్నంత సేపు సీఎం రేవంత్ రెడ్డి వాహనం లోనే కూర్చున్నారు. పోలీసులకు పూర్తిగా సహకరించారు సీఎం. ఎన్నికల సమయంలో వాహన తనిఖీలు సహజమే అయినా.. సీఎం స్థాయి వ్యక్తులను ఆపి తనిఖీ చేయడం అరుదుగా జరుగుతుంది.అనంతరం చంద్రాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజులే మిగిలి ఉంది. ఎన్నికల ప్రచార గడువు ఈ నెల 18 సాయంత్రంతో ముగియనుండగా.. 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచార ఘట్టం తుది అంకానికి చేరడంతో అగ్రనేతలంతా మహారాష్ట్ర ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఎన్నికల సంఘం అధికారులు సైతం ఎక్కడికక్కడ తనిఖీ చేస్తున్నారు.

## మీకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

**హైదరాబాద్ :** లగచర్ల దాడి ఘటనతో సంబంధం లేని వాళ్లను జైలుకు పంపించారని, వాళ్లపై పోలీసులు కావాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ కేటీఆర్ ఆరోపించారు. దాడి కేసులో అరెస్ట్ అయ్యి సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదులుగా ఉన్న వారిని కేటీఆర్, ఇతర సీనిరయ్ బీఆర్ఎస్ నాయకులు ములాఖత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కేటీఆర్.. తమ నాయకుడు కేసీఆర్ ఆదేశాలతోనే జైల్లో ఉన్న వారిని కలిసేందుకు వచ్చినట్లు తెలిపారు. అక్కడి వారి బాధలు వింటే బాధగా ఉందని, వారంతా నిర్ధోషులంటూ వ్యాఖ్యానించారు.ఫార్మా కంపెనీలు అంటే కాలుష్యం అని ఒకప్పుడు అన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడెందుకు ఫార్మా సంస్థలకు మద్ధతిస్తున్నారంటూ ప్రశ్నించారు. లగచర్లలో లక్షలు విలువ చేసే భూములను తీసుకుని.. కొద్దికొప్పా ఇస్తామంటే ఎవరు ఒప్పుకుంటారని అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇలా భూములు కొల్లగొడుతోందంటూ ఆరోపించారు. మార్కెట్లో ఈ భూముల ధరలు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉన్నాయన్న మాజీ మంత్రి కేటీఆర్.. ప్రభుత్వం మాత్రం రూ.10 లక్షలు ఇస్తామంటే ఎలా అని అడిగారు.ప్రస్తుతం జైలులో రిమాండ్ లో ఉన్న వాళ్లంతా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే అని ఒప్పుకున్న కేటీఆర్.. వాళ్లను అక్రమంగా కేసులో ఇరికించారని ఆరోపించారు. దాడి సమయంలో ఎక్కువగా కాంగ్రెస్ నాయకులే ఉన్నారని, వారిని తప్పించి.. బీఆర్ఎస్ కార్యకర్తల్ని నిందితులుగా చేర్చారని అన్నారు. దాడి తర్వాత పోలీసులు 60, 70 మందిని అరెస్టు చేశారని.. వారు ఎక్కువ మంది కాంగ్రెస్ నేతలే ఉన్నారన్న కేటీఆర్.. దాడితో సంబంధం లేని అమాయక బీఆర్ఎస్ పార్టీ వాళ్లను గుర్తించి కేసులు బనాయించారని తెలిపారు.పోలీసుల అదుపులోకి తీసుకున్న 21 మందిలో అంతా పేదవాళ్లే అన్న కేటీఆర్.. వాళ్లను పోలీసులు చిత్రహింసలు పెట్టారని, మెజిస్ట్రేట్ ముందు చెప్తే మళ్లీ కొడతామంటూ ఆమానవయంగా వ్యవహరించారంటూ పోలీసులపై ఆరోపణలు చేశారు. నిందితుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారని, ఆయన కులగణన కోసం ఆ ఊరు వెళితే.. దాడుల్లో పాల్గొన్నాడంటూ కేసు బనాయించారని, మరొక వ్యక్తి వనపర్తిలో చదువుకుంటూ.. గొడవ విషయం తెలిసి ఇంటికి వస్తే అతనిపైనా కేసులు నమోదు చేశారంటూ ఆరోపించారు. వారెవరూ భయపడవద్దని సూచించిన కేటీఆర్.. జైల్లో ఉన్నావారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. వారి కోసం అవసరమైతే.. సుప్రీం కోర్టు వరకు వెళతామని అన్నారు.పదవులు శాశ్వతం కాదని, ఈ రోజు కాంగ్రెస్ వాళ్లు అధికారంలో ఉంటే.. రేపు తాము అధికారంలోకి వస్తామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కావాలంటే మమ్మల్ని జైల్లో పెట్టుకో.. మేము అధికారంలోకి వచ్చాక నిన్నేం చేయాలో అది చేస్తాం అంటూ సీఎం ను ఉద్దేశించి అన్నారు.

## ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ ఇస్తా

**హైదరాబాద్ :** ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇస్తా.. మీ అమ్మ నాన్నను చంపేస్తానంటూ ఓ యువకుడు యువతిని లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఈ ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది. హైదరాబాద్ హయత్ నగర్ లో చెరుకుపల్లి విజయ్ అనే వ్యక్తికి ఇన్ స్టాగ్రామ్ లో ఓ అమ్మాయి పరిచయమైంది. ఆ విద్యార్థిని బీఎస్సీ నర్సింగ్ చదువుతుండగా ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. దీంతో ఆ యువతిని ప్రేమించాలని వేధింపులకు గురిచేయడంతో పోలీసులను ఆశ్రయించింది.ఇద్దరూ సరదాగా కలిసి ఉన్న సమయంలో దిగిన ఫోటోలను, వీడియోలను అందరికీ చూపిస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. అంతే కాకుండా తనను బలవంతంగా నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడని విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. చాలా సార్లు కాలేజీలో వెంటబడి కొట్టాడని, బంధువులు అందరికీ ఫోన్ చేస్తూ మీ బిడ్డని చంపుతా అని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబానికి ప్రాణహాని ఉందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.తమ ఇంటికి వచ్చి అడ్డుపడిన తన తండ్రి మీద దాడికి దిగాడని చెప్పింది. తనకు తెలిసిన కొంత మంది అమ్మాయిలను కూడా ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని యువతి ఆరోపించింది. గతంలో కూడా నాగార్జునసాగర్ లో కంప్లైంట్ ఇవ్వగా అక్కడ కూడా కేసు అయ్యిందని పోలీసులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఆన్ లైన్ లో ఏర్పడిన పరిచయాలతో యువత ఇబ్బందుల్లో పడుతున్నారు. కొంతమంది మధ్య ఆ పరిచయాలు ప్రేమలు, అక్రమ సంబంధాలకు దారితీస్తున్నాయి. ఈ క్రమంలో గొడవలు జరిగి విడిపోవడం, కేసులు పెట్టుకోవడం వరకూ వెళుతున్నాయి. కాబట్టి పోలీసులు ఆన్ లైన్ పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతకు

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com